క్లుప్తంగా

రేపు గంగమ్మ ఆలయంలో బహిరంగ వేలం

తిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఈ నెల 27వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో మమత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అమ్మ వారికి భక్తులు సమర్పించే చీరలు, రవికెల సేకరణ లీజు హక్కు, అమ్మవారి ఫొటోలు, కీ చైన్లు వగైరాలు విక్రయానికి కొలు హక్కు కలి ్పించనున్న సందర్భంగా ఈ బహిరంగ వేలం పాట చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ లీజు హక్కు డిసెంబర్ 27 నుంచి 2024 డిసెంబర్ 26వ తేదీ వరకు ఏడాదిపాటు ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు దేవస్థానం కార్యాలయం పనివేళల్లో సంప్రదించి వివరాలు పొందవచ్చని తెలిపారు.

ఘనంగా వాజ్‌పేయి జయంతి



అన్నదానం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

తిరుపతి గాంధీ రోడ్డు: భారత మాజీ రాష్ట్రపతి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల బైపాస్ రోడ్‌లోని శ్రీకాళహస్తీశ్వర ఆర్యవైశ్య వాసవి నిత్యాన్నదాన సత్రం వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుండాల గోపీనాథ్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, సామంచి శ్రీనివాస్, పెద్ద ఎత్తున బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు



జేసీబీతో గుంతలకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని ఆలత్తూరు–పుత్తేరి రోడ్డు ఓవర్ లోడుతో వెళ్లే క్వారీ లారీల కారణంగా ధ్వంసమైంది. సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రసాద్‌పాల్, చంద్రారెడ్డి తాత్కాలిక మరమ్మతులు చేయించారు. క్వారీ లారీల వల్ల రోడ్డు గుంతలమయమై అధ్వాన్నంగా మారింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దీనిపై స్పందించిన ప్రసాద్‌పాల్, చంద్రారెడ్డి జేసీబీ యంత్రంతో గుంతలను పూడ్చి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. దీంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు.

వేపచెట్టు నుంచి పాలధార



వేపచెట్టు నుంచి కారుతున్న పాలధార

నారాయణవనం: మండల కేంద్రం నారాయణవనంలో వేపచెట్టు నుంచి పాలు కారుతుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది. నారాయణవనం ఎగువ కోటవీధిలోని సుమారు 20 అడుగుల వేప చెట్టు నుంచి ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి పాలు కారడాన్ని మహిళలు గుర్తించారు. ప్రారంభంలో కొద్దిగా కారుతున్న పాలధార క్రమంగా పెరగడంతో మహిళలు, పిల్లలు గుంపులు గుంపులుగా తరలివచ్చి చూస్తున్నారు.

ఏసు అందరినీ చల్లగా చూడాలి..

- క్రిస్మస్ ప్రార్థనల్లో పాల్గొన్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మి
- మంగళంలోని చర్చిలకు మైక్‌సెట్‌లు, గోడ గడియారాలు వితరణ





మంగళంలో చర్చిలకు మైక్‌సెట్, గోడ గడియారాలను అందజేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, తిరుమలనగర్ చర్చికు మైక్‌సెట్, గోడ గడియారం, నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి

తిరుపతి మంగళం: క్రిస్మస్ పండుగ సందర్భంగా ఏసు ప్రభువు అందరినీ చల్లగా చూడాలని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, ఆయన తల్లి చెవిరెడ్డి లక్ష్మి ప్రార్థించారు. మంగళం పరిధిలోని తిరుమలనగర్, రణధీర్‌పురం, సప్తగిరినగర్, మంగళం గ్రామ పంచాయతీల్లోని చర్చిలలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ వేడుకల్లో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మి పాల్గొని, ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయా పంచాయతీల్లోని చర్చలకు మైక్‌సెట్‌లు, గోడ గడియారాలతోపాటు రూ.10వేలు నగదు అందించారు. క్రైస్తవులు నిత్యం ప్రార్థనలు చేసుకోవడానికి మైక్‌సెట్‌లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చర్చిల పాస్టర్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న క్రైస్తవులంతా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చెవిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్ సీపీ డివిజన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, పంచాయతీల ఇన్‌చార్జులు గుండ్రాజు శివశంకర్‌రాజు, లక్ష్మీనారాయణ, అశోక్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గుండ్రాజు లక్ష్మీదేవి, ఉపసర్పంచ్‌లు తిరుమల ప్రసాద్, మల్లెమొగ్గల ఉమాపతి, అధ్యక్షుడు రజాక్, మహ్మద్‌ఖాసిం, పార్టీ నాయకులు రమేష్, తుంటి సుధాయాదవ్ పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

చంద్రగిరి: ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా మండల వ్యాప్తంగా సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శుభాకాంక్షలను తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని పలు చర్చిలలో జరుగుతున్న ప్రార్థనల్లో వారు వేర్వేరుగా పాల్గొన్నారు. చర్చిలకు అవసరమైన రూ.25వేల విలువైన మైక్‌సెట్‌లను విరాళంగా అందజేశారు. అదే కొన్ని చర్చిల మరమ్మతులకు సహకారం అందించాలని నిర్వాహకులు కోరడంతో తప్పకుండా సహకరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జిల్లా వైఎస్‌ఆర్ సీపీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పాల్‌రాజ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





పనపాకం చర్చిలో గడియారం అందజేస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి, భాకరాపేట ప్రార్థనా మందిరంలో మైక్ సెట్, విరాళం అందజేస్తున్న చెవిరెడ్డి చైతన్యరెడ్డి

భాకరాపేటలో..

భాకరాపేట: చిన్నగొట్టిగల్లు మండలంలో క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శుక్ర వారం రాత్రి నుంచి శోమవారం ఉదయం వరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భాకరాపేట షకీనా ప్రార్థనా మందిరంలో పాస్టర్ సైలేష్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భాకరాపేట, చిన్నగొట్టిగల్లు, మారసానివారిపల్లె చర్చి మందిరాల్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చెవిరెడ్డి చైతన్యరెడ్డి చేతులు మీదుగా మండలంలోని చర్చిలకు మైక్‌సెట్, రూ.10 వేలు విరాళంగా అందజేశారు మండల జేసీఎస్ కన్వీనర్ ఖదీర్‌అహ్మద్, సర్పంచులు సాకిరి భూపాల్, మనోహర్, సింహాల విమల, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పాకాలలో..

పాకాల: క్రిస్మస్ పండుగ వేడుకల్లో తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాల్గొన్నారు. సుమారు 30 చర్చిలకు మైక్ సెట్లు, నగదు వితరణ చేశారు. చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మోహిత్‌రెడ్డికి అంతా మంచి జరగాలని, దేవుని ఆశీర్వాదం ఉంటుందని ఆశీర్వదించారు. ఎంపీపీ లోకనాథం, కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు నంగా కపిలేశ్వర్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, గుండ్లూరి సురేష్, భాస్కర్‌నాయుడు, సర్పంచ్ గౌరీశంకర్‌రాజు, లింగయ్యనాయుడు, చంటి, నిత్యానందం, ప్రకాష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు పనులను పరిశీలించిన తుడా చైర్మన్



పెరుమాళ్లపల్లిలో కల్వర్టు పనులను పరిశీలిస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- మరో నెల రోజుల్లో పంచాయతీలో సీసీ రోడ్లు పూర్తి

తిరుపతి రూరల్: పెరుమాళ్లపల్లిలో జరుగుతున్న కల్వర్టు పనులను తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోమవారం సాయంత్రం పరిశీలించారు. గత ఆరు నెలలుగా పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, కాలువ నిర్మాణాలు, కల్వర్టు పనులు తుడా, మండల నిధుల నుంచి పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా పెరుమాళ్లపల్లిలో రూ.34 లక్షలతో సీసీ రోడ్డు పనులను చేపట్టారు. రోడ్డు నిర్మాణంలో రెండు కల్వర్టులు ఏర్పాటు చేయాల్సి రావడంతో నాయకులు పనులను ప్రారంభించారరు. ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు కల్వర్టును పరిశీలించారు. తన రాజకీయ ప్రస్థానానికి మొదటి అడుగు పెరుమాళ్లపల్లిలో పడినట్లు ఆయన గుర్తు చేసుకున్నారు. పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. మరో నెలరోజుల్లో పనులు పూర్తి చేసేలా కాంట్రాక్టర్ చొరవ చూపాలని ఆయన కోరారు. ఆయన వెంట సర్పంచ్ జోగి మోహన్, ఉప సర్పంచ్ వెంకట నారాయణ, సీనియర్ నాయకుడు కొత్తపాటి మునీశ్వర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, భాస్కర్‌రెడ్డి, మూలం చంద్రమోహన్ రెడ్డి(బాబు) పాల్గొన్నారు.

వేడుకగా క్రిస్మస్ సంబరాలు







ఖాదీకాలనీలో జగన్మాత చర్చిలో, పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న బిషప్ వేదనాయగం, కుష్టురోగులకు నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న డాక్టర్ వై.ప్రవీణ్





చిన్నారిని దీవిస్తున్న పాస్టర్ అరుల్ అరుసు, తిరుపతి రూరల్ లింగేశ్వరనగర్‌లో రెవ.డాక్టర్ డానియల్ దినకర్ వాక్య పరిచర్య



పాకాలలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆశీర్వదిస్తున్న చర్చి పాస్టర్

తిరుపతి కల్చరల్: క్రిస్మస్ వేడుకలను సోమవారం జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. తిరుపతి నగరంలో ఈస్ట్ చర్చి, వెస్ట్ చర్చి, జగన్మాత చర్చిలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఏసు క్రీస్తు జననం తెలిపే సెట్టింగ్‌లు విశేషంగా ఆకట్టుకున్నాయి. చర్చిల వద్ద పేదలకు అన్నదానాలు, దుస్తులు పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఖాదీకాలనీలోని జగన్మాత చర్చి, రాజన్న పార్క్ వద్దనున్న సౌత్ ఆంధ్ర లూథరన్ ఈస్ట్ చర్చిలో ఆదివారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.



వెస్ట్ చర్చిలో కోలాహలం

షెకీనా ప్రార్థనా మందిరంలో...

కేబీ లేఔట్‌లోని షెకీనా ప్రార్థనా మందిరంలో సోమవారం ఉదయం క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ పాస్టర్ అరుల్ అరుసు క్రిస్మస్ సందేశం అందించారు.

పేదలకు దుస్తులు, బిర్యానీ పంపిణీ

తాటితోపులోని చర్చ్ ఆఫ్ హోలీ స్పిరిట్, ఆంగ్లికన్ చర్చి ఆఫ్ ఇండియా బిషప్ ఎస్.వేదనాయగం ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు వేడుకగా నిర్వహించారు. బిషప్ వేదనాయగం శాంతి సందేశాన్ని అందించారు. అనంతరం పేదలకు దుస్తులు, బిర్యానీ పంపిణీ చేశారు. వెంకటపతి నగర్ సర్పంచ్ చిన్ని యాదవ్, వేద కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ దేవి, డాక్టర్ శ్యాంకుమార్, పాస్టర్లు హేమంత్‌కుమార్, దేవన్న, ఆనంద్‌కుమార్, సిస్టర్ చంద్రమ్మ, క్రైస్తవులు పాల్గొన్నారు.

పేదలకు వస్త్రాలు పంపిణీ

తిరుపతి కల్చరల్: క్రిస్మస్ సంబరాల్లో భాగంగా ఏర్పేడులోని డేవిడ్ రీస్ ఆసుపత్రిలో ఆ ఆసుపత్రి అడిషనల్ డైరెక్టర్, ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ వై.ప్రవీణ్ సోమవారం కుష్టు రోగులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా నిర్మించిన ఓపీ భవనం, వార్డులో అన్ని జబ్బులకు వైద్య సదుపాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారని ఈ సౌకర్యాన్ని చుట్టు ప్రక్కల ప్రాంతాలు, గ్రామీణ ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

వారపు సంతలో భోజనాలు

పాకాల: ఆర్టీసీ బస్టాండ్‌కు సమీపంలో నిర్వహిస్తున్న వారపు సంతలో రైతులు, వ్యాపారస్తులకు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్‌ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఉచితంగా భోజనాలను అందజేశారు. సోమవారం స్థానిక నాయకుల చేతుల మీదుగా భోజనాలను సరఫరా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు, సన్న, చిన్నకారు రైతులు, వ్యాపారులు భోజనాలకు ఇబ్బంది పడకూడదని, అందరూ బాగుండాలనే ఉద్దేశంతో భోజనాలను సరఫరా చేస్తున్నారని వివరించారు. పాకాలతోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జరిగే వారపు సంతల్లో భోజనాలను సరఫరా చేస్తున్నారని వివరించారు. అన్ని సమయాల్లో తమకు అండగా ఉండే ఎమ్మెల్యే కుటుంబానికి రుణపడి ఉంటామని, రాబోయే ఎన్నికల్లో వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



భోజనాలు వడ్డిస్తున్న వైఎస్‌ఆర్ సీపీ నాయకులు

బంగారు తిరుచ్చిపై శ్రీకృష్ణుడి అభయం

చంద్రగిరి: శ్రీనివాస మంగాపురంలో బంగారు తిరుచ్చిపై రుక్మిణి సత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం శ్రీకృష్ణ స్వామివారి జన్మనక్షత్రమైన రోహిణి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయం అభిషేక సేవను చేపట్టి, స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలకరించారు. అనంతరం సాయంత్రం ఆలయ ఆవరణలో విద్యుత్ కాంతుల నడుమ స్వామి, అమ్మవార్లకు ఊంజల్ సేవ చేపట్టారు. సర్వాలంకార శోభితులైన స్వామి, అమ్మవార్లు తిరుచ్చి వాహనంపై ఆశీనులై నాలుగు మాడ వీధులలో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. రుక్మిణి సత్యభామ సమేత తిరుచ్చిపై కొలువైన దేవేరులను దర్శించుకున్న భక్తులు, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, ఆర్జితం ఇన్స్‌పెక్టర్ ధనశేఖర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



తిరుచ్చిపై భక్తులను దర్శనమిస్తున్న శ్రీకృష్ణ సమేత రుక్మిణి సత్యభామ






చిన్నారుల నృత్య ప్రదర్శనలు

ఆకట్టుకున్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు

తిరుపతి కల్చరల్: మహతి కళామందిరంలో సోమవారం చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జీవకోనలోని ఇండియన్ ఫార్చ్యూన్స్ హైస్కూల్ 8వ వార్షికోత్సవం సందర్భంగా రాప్సోడి పేరుతో సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి.


త్రుటిలో తప్పిన ప్రమాదం



లారీ ఢీకొట్టడంతో ధ్వంసమైన చెత్త వాహనం

శ్రీకాళహస్తి: పారిశుధ్య కార్మికురాలికి తృటిలో ప్రమాదం తప్పిన ఘటన శ్రీకాళహస్తి పట్టణంలో సోమవారం చోటుచేసుకుంది. నిత్యం రద్దీగా ఉండే జయరామారావు వీధిలో సోమవారం ఉదయం చెత్త సేకరించే నిమిత్తం పారిశుధ్య కార్మికురాలు విధులు నిర్వహిస్తోంది. అదే సమయంలో ఓ భారీ లారీ దూసుకొచ్చింది. గమనించిన ఆమె అప్రమత్తమై పక్కకు తప్పుకోవడంతో చెత్తవాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో చెత్తవాహనం ధ్వంసమైంది. పారిశుధ్య కార్మికురాలు స్వల్పగాయాలతో బయటపడింది. ఈ మార్గంలో భారీ వాహనాలు రాకుండా చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పండుగ వాతావరణంలో ఆడుదాం ఆంధ్రా



బ్యాడ్మింటన్ కోర్టును పరిశీలిస్తున్న కమిషనర్ హరిత

తిరుపతి తుడా: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా ఏర్పాట్లు పండుగ వారతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాల ఏర్పాట్లపై నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో అన్నివిభాగాల అధికారులతో సోమవారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలోని 102 సచివాలయాల పరిధిలో 29 క్రీడా మైదానాల్లో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మున్సిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్, ఆర్‌ఓ సేతు మాధవ్, సూపరింటెండెంట్ రవి, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ మేనేజర్ సయ్యద్, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలన

మంగళవారం నుంచి నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమ ఏర్పాట్లను సోమవారం కమిషనర్ హరిత పరిశీలించారు. ఎస్వీ హైస్కూల్ గ్రౌండ్‌లో ఆమె బ్యాడ్మింటన్ కోర్టును పరిశీలించి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.